అర్హులైనవారికి పథకాలందించడమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: అర్హులైనవారికి పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఆమె పాల్గొని మాట్లాడుతూ పింఛన్లు, విద్యుత్తు, పది రకాల సమస్యలు తమ దృష్టికి వచ్చాయని సంబంధిత అధికారులతో దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు అమలయ్యే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముందు ముందు ఏ ఒక్క సమస్య మిగలకుండా పరిష్కారం దిశగా తన వంతుగా కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరువయ్యే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో పనిచేస్తున్నారని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం నిరంతరము పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూములు కోల్పోయాం... న్యాయం చేయండి

ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు గిరిజనులు వినతి

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: భూములు కోల్పోయిన తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ అల్లూరి సీతారామరాజుజిల్లా పెదబయలు, దుంబ్రిగుడ మండలాలకు చెందిన గిరిజనులు ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు కు వినతిత్రం అందజేశారు. విజయనగరం లోని కమిషన్ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో గురువారం వారు డాక్టర్ డివిజి శంకరరావు ను కలసి తమ సమస్యను తెలిపారు.పెదబయలు, దుంబ్రిగుడలలో ఏకలవ్య మోడల్ స్కూల్స్ నిర్మాణంలో తాము భూములు కోల్పోయామని తెలిపారు.అయితే తమకు నష్టపరిహారం, ఉపాధి కల్పించడం విషయంలో అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. అనేక సార్లు తమ సమస్యను ప్రభుత్వం దృష్టి కి తీసుకు వెళ్లామని తెలిపారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని కమిషన్ చైర్మన్ శంకరరావు కు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకు వెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని తెలిపారు.

మద్యం ప్రియులను మోసం చేస్తున్న మద్యం షాప్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : మందుబాబులు ను నిలువు దోపిడీ చేస్తున్న మద్యం సిండికేట్ వ్యాపారులను కఠినంగా శిక్షించాలని అధిక రేట్లుకు అమ్మకాలు చేస్తున్నా షాపు యాజమాన్యాలపై కేసులు నమోదు చేసి షాపులు లైసెన్స్ లు రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాసులు ప్రభుత్వం డిమాండ్ చేశారు. మద్యం షాపుల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను. గ్రామ పట్టణాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను నిర్మూలించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పెట్టినటువంటి నూతన మద్యం పాలసీ విధానంలో ఉన్నటువంటి నిబంధనలను అమలు చేయకుండా మద్యం షాప్ యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పడి వారి ఇష్టానుసారంగా బార్ షాపులకు రెస్టారెంట్లకు బెల్ట్ షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తూ జేబులు నింపుకుంటున్నారని. బెల్ట్ షాపులను నియంత్రించవలసిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్ర వ్యవస్థలో ఉన్నారని ఆరోపించారు .దీనినే ఆసరాగా తీసుకొని మద్యం షాప్ యాజమాన్యాలు మంచి బ్రాండ్లను ఎక్కువ ధరలకు బయట వ్యక్తులకు విక్రయించి నాసిరకం మద్యాన్ని మద్యం వినియోగదారులకు విక్రయించి వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో కూటమి నాయకులు గత ప్రభుత్వం సరఫరా చేసిన మద్యం మద్యంపై సంచలన ఆరోపణలు చేసిన ఈ కూటమి ప్రభుత్వం నేతలుకు ప్రస్తుతం బొబ్బిలి పట్టణంలో మద్యం షాపుల్లో జరుగుతున్నటువంటి అక్రమాలు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఇకనైనా పట్టణాల్లో గ్రామాల్లో నిర్వహిస్తున్నటువంటి బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని, అధిక రేట్లకు అమ్మకాలు చేస్తున్న వారిపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండా : ఎమ్మెల్యే కళా వెంకటరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండాగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తుందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. చీపురుపల్లి నుండి బాగువలస వెదులువలస మీదుగా 8.76 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన రహదారిని గురువారం కళా వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని, మాటను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది అన్నారు.రాష్ట్రాభివద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారు అని అన్నారు.ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని కళా వెంకట్రావు వివరించారు.గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు, పట్టణాలు, అభివృద్ధికి నోచుకోక పూర్తిగా వెనుకబడిపోయాయని, గుంతల రోడ్లతో ప్రజలు నరకం అనుభవించారని ఆయన ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రూ. 861 కోట్ల నిధులతో గుంతలరోడ్ల మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టారని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లో అంతర్గత బీటీ,సీసీ రోడ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు మాజీ ఆర్ఈసిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు బీసీ సెల్ అధ్యక్షులు ముల్లు రమణ ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు,, గరివిడి మెరకముడుదాం మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారా లీగల్ వాలంటీర్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఉత్తర్వులు మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టీవీ. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పారా లీగల్ వాలంటీర్స్ శిక్షణా కార్యక్రమం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండేవారే ఈ పారా లీగల్ వాలంటీర్స్ అని తెలియజేశారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ తరఫున ప్రజలకు న్యాయ సేవలను అందించే వారే పారా లీగల్ వాలంటీర్స్ అని అన్నారు. చిన్న చిన్న సమస్యలను ప్రజల మధ్యకు వెళ్లి పరిష్కరించడానికి పారా లీగల్ వాలంటీర్స్ కు ఐదు రోజులు శిక్షణ ఇచ్చి వారికి గుర్తింపు కార్డులను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అందజేస్తుందని తెలిపారు. మొదటిరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్స్, న్యాయవాది ఐ సురేష్ భారత రాజ్యాంగం గురించి ఆస్తి, భూమి తగదాల చట్టం గురించి వివరించారు. చైర్మన్ దుర్గయ్య పర్మినెంట్ లోక్ అదాలత్ చట్టం గురించి, వాటి యొక్క విధులు గూర్చి తెలియజేశారు.

సమాజ శ్రేయస్సే లక్ష్యం

స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కమిషనర్ ఈపు విజయ్‌కుమార్
నెల్లిమర్లలో 50 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేత

విశాలాంధ్ర-నెల్లిమర్ల : సమాజ శ్రేయస్సు లక్ష్యంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు అందించాలని ఆ సంస్థ జిల్లా కమిషనర్ ఈపు విజయ్ కుమార్ సూచించారు. నెల్లిమర్ల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రథమ, ద్వితీయ దశల్లో శిక్షణ పూర్తిచేసుకున్న 50 మంది గైడ్స్ విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ట్రైనింగ్ కమిషనర్ వసాది సూరిబాబు, పాఠశాల హెచ్ ఎం శారదతో కలిసి ధ్రువపత్రాలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో స్కౌట్స్ గైడ్స్ యూనిట్లు ఉన్నాయన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఉన్నత చదువులు, ఉద్యోగాల ఎంపికలో ఎంతో ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. అన్ని దశల్లో శిక్షణ పూర్తిచేసుకోవడానికి తమ వంతు సహకారం అందిస్తామని విజయ్ కుమార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనిట్ గైడ్ టీచర్లు సుజాత, శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను ఎంపిడివో పరిశీలన

విశాలాంధ్ర-జామి : మండలంలోని లొట్లపల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడివో నీలం అప్పలనాయుడు గురువారం ఉదయం అకస్మికంగా పరిశీలన చేసారు. చెరువులో జరుగుతున్న పనుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విదంగా పని చేయాలని అప్పుడే తగిన గిట్టుబాటు వేతనం వస్తుందని వివరించారు. ఉపాధిపనులు చేసే కూలీలకు అందుబాటులో తాగునీరు ఏర్పాటు చేయాలని నీడను ఏర్పాటు చేయాలని ఫీల్డు అసిస్టెంట్‌కు సూచించారు.

తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకే బోర్లు మంజూరు : జెడ్‌పిటిసి

విశాలాంధ్ర-జామి: మండలంలో అవసరమైన ప్రాంతాలలో తాగునీటి సమసయలను పరిష్కరించేందుకు మండల పరిషత్ నిధులనుంచి బోరుబావులను మంజూరు చేయడం జరుగుతుందని జెడ్‌పిటిసి గొర్లె సరయు, ఎంపిపి ఎస్.అరుణలు తెలిపారు. గురువారం మండలంలోని జెడి వలస గ్రామంలో ఏర్పాటు చేసిన చేతిబోరును జెడ్‌పిటిసి, ఎంపిపి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, గ్రామ సర్పంచ్ చిటికిరెడ్డి రామునాయుడుతోపాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అలాగే కుమరాం గ్రామానికి రెండు చేతిబోర్లును మంజూరు చేసినట్లుగా సర్పంచ్ పిన్నింటి ఆదిలక్ష్మి తెలిపారు. అందులో భాగంగా ఒక బోరును ఎస్సీ కాలనీలో నిర్మించగా, మరొక బోరును శ్మశాన వాటికలో ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. గురువారం బోర్లు తీసేందుకు శంఖుస్థాపన చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌తోపాటు ఎంపిటిసి కంది పద్మావతి, స్థానిక వైసీపీ నేతలు పిన్నింటి రవికుమార్,కంది నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్యచేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు, జరిమానా : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మండలం, కొత్తవలస పోలీసు స్టేషన్ పరిధిలో 2022 సం.లో నమోదైన హత్య కేసులో నిందితుడు కొత్తవలస మండలం అప్పన్నదొర పాలెం పంచాయతీ జోడుమెరక గ్రామానికి చెందిన జోడి నాగరాజు (32 సం.లు)కు జీవిత ఖైదు, రూ.1000/- లు జరిమాన విధిస్తూ గురువారం డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ బి.కళ్యాణ్ చక్రవర్తి తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, కొత్తవలస సిఐ షణ్ముఖరావులు తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే.. కొత్తవలస మండలం అప్పన్నదొరపాలెం పంచాయతీ జోడిమెరక గ్రామానికి చెందిన జోడీ నాగరాజు తన భార్య లక్ష్మీ కనిపించడం లేదని 2022 సం.లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో కొత్తవలస పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారన్నారు. విచారణలో ఫిర్యాది/నిందితుడు అయిన జోడు నాగరాజు తన భార్య అయిన జోడు లక్ష్మీని హత్య చేసి, పెట్రోల్ పోసి కాల్చివేసి, తిరిగి తన భార్య అదృశ్యం అయినట్లుగా ఫిర్యాదు చేసినట్లుగా నిర్ధారణ అయ్యిందన్నారు. నిందితుడిని, అతడికి సహకరించిన మౌనికను అప్పటి కొత్తవలస సిఐ బాలసూర్యారావు అరెస్టు చేసి రిమాండుకు తరలించి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు సాక్షులను ప్రవేశ పెట్టడంతో (ఎ-1) జోడు నాగరాజు పై నేరారోపణలు రుజువు కాగా, ఎ-2 మౌనికపై నేరారోపణలు రుజువు కాలేదన్నారు. ఈ కేసులో పోలీసు వారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ వాదనలు వినిపించారు. ప్రాసిక్యూషన్ సక్రమంగా జరిపించుటలో ప్రస్తుతం పనిచేస్తున్న కొత్తవలస సిఐ సీహెచ్.షణ్ముఖరావు ఆధ్వర్యంలో సిఎంఎస్ ఎస్సై పి.ఈశ్వరరావు, కోర్టు కానిస్టేబుల్ ఎర్నినాయుడు సాక్షులను సకాలంలో ప్రవేశ పెట్టారన్నారు. నిందితుడికి శిక్ష పడడంలో క్రియాశీలకంగా పని చేసిన పోలీసు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పి వకుల్ జిందల్ అభినందించారు.

దేశ ప్రజా సంస్థలను, కార్మిక చట్టాలను కార్పొరేట్లకి ధారాదత్తం చేస్తే ప్రతిఘటన తప్పదు

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : దేశ ప్రజా సంస్థలను, కార్మిక చట్టాలను కార్పొరేట్లకి ధారాదత్తం చేస్తూ కార్పొరేట్ల సేవలో మునిగిపోతున్న మోడీ విధానాలు మార్చుకోకపోతే తీవ్రమైన ప్రతిఘటన తప్పదనీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరించారు. గురువారం ఉదయం విజయనగరం పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి కె.ఎల్.పురంలో సిపిఐ దేశవ్యాప్త పిలుపులో భాగంగా కరపత్రాల పంచుతూ ప్రచార కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకి దేశసంపదలోని రైల్వేలు, విమానాశ్రయాలు, పోర్టులు, బొగ్గు గనులను, బిఎస్ఎన్ఎల్ కారు చౌకగా అప్పజెప్తున్నారని విమర్శించారు. కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక చట్టాలను, పౌర హక్కులను కాలరాస్తున్నారు. రాష్ట్రంలో లక్షలాది అసంఘటితరంగంలో లోడింగ్ అన్లోడింగ్ పనులు చేస్తున్న కార్మికులు, వివిధ ప్రభుత్వ స్కీములలో పనిచేస్తున్న కార్మికులకు భద్రత కల్పించకుండా వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని, అందుకే అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, స్కీమ్ వర్కర్లును, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రములో కూటమి ప్రభుత్వాలు కార్మికుల హక్కుల పై మునుపెన్నడూ లేని రీతిలో దాడులు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు ఇప్పటివరకు కలగా ఉన్న కార్మిక చట్టాలు మార్పుపైన మోడీ ప్రభుత్వం ప్రధాన దృష్టిని కేంద్రీకరించింద న్నారు. వర్కర్స్ నియామకం తొలగింపుల్లో పూర్తి స్వేచ్ఛను యాజమాన్యాలకు దారాదత్తం చేసే నిర్ణయాలు చేసే కుట్రలో ఉందన్నారు. భారతదేశంలో కార్మిక వర్గం నెత్తురు చిందించి ప్రాణ త్యాగాలు చేసి సాధించినటువంటి కార్మిక చట్టాలను రూపుమాపి బడా కార్పొరేట్ యాజమాన్యాలకు కార్మికులని కట్టుబానిసలుగా మార్చే దుర్మార్గాలకి పాల్పడుతున్నదన్నారనీ మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగాలను పరిరక్షించేందుకు, కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు భగత్ సింగ్ స్ఫూర్తితో భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ) దేశవ్యాప్తంగా కార్మికవర్గంలో రాజకీయ చైతన్యాన్ని కలిగించేందుకు రాజకీయ ప్రచార జాతా నిర్వహిస్తున్నదన్నారు. కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని బుగత అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

అలమండ సంత యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

గోసంరక్షణ సమాఖ్య డిమాండ్

విశాలాంధ్ర-జామి : మండలంలోని లొట్లపల్లి పశువుల సంతకు ఎటువంటి అనుమతులు లేకపోయినా అక్రమంగా నడుస్తున్నందున యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు లోగీశ రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల కార్యాలయంలో మండల పంచాయతీ విస్తరన ఆధికారిణి పిరుబండి ఉమా కు ఫిర్యాదు పత్రం అందచేశారు. ఈ సందర్భంగా లొగిశ రామక్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్దదైన లోట్లపల్లి సంతకు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకపోయినప్పటికీ అక్రమంగా ప్రతి ఆది, సోమ, మంగళ వారాల్లో పశువుల సంత అక్రమంగా నిర్వహిస్తూ లక్షలాది రూపాయలను దోచు కుంటున్న అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఈ ఏడాది కూడా అధికారుల అండదండలతో సంతను నిర్వహించాలని సంత యాజమాన్యం చూస్తుందదన్నారు. తక్షణమే జామి పోలీసు స్టేషన్ కు తహశీల్దారు , జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయాలని సంత యాజమాన్యం అరెస్ట్ చేయాలని కోరారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో మండల జంతు సంక్షేమ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అక్రమ పశువుల సంత మూసివేతకు పశువుల అక్రమ రవాణాపై కేసు నమోదుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోసంరక్షణ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఆర్ సత్యనారాయణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు చోల్ల రాజకుమారి, జిల్లా కమిటీ సభ్యులు వేముల యమున, కేత జీవన, మాల మహానాడు జామి మండల అధ్యక్షుడు పిడిది బంగారయ్య, కార్యదర్శి బోనెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రవాణాపై గట్టి నిఘా ఏర్పాటు చేసాం

విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి

విశాలాంధ్ర-రామభద్రపురం : ఒడిస్సా నుంచి ఆంధ్రకు గంజాయి అక్రమంగా రవాణా జరగకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా స్మగ్లర్లపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి అన్నారు. గురువారము స్థానిక పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా ఆయన తనిఖీ చేపట్టారు. ముందుగా పోలీసులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్లో సెంట్రీ విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ నవీన్ వద్ద ఉన్న సెంట్రి రికార్డును తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఎన్ డి పి ఎస్ కేసులో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాదిలో గంజాయి కేసులో పట్టుబడిన వ్యాపారస్తుల నుంచి ఐదు కోట్ల రూపాయలు విలువచేసే ఆస్తులను జప్తి చేయడం జరిగిందన్నారు. శ్రీకాకుళం విజయనగరం, విశాఖపట్నం, జిల్లాల మీదుగా గంజాయి కొత్త కొత్త మార్గాలలో స్మగ్లర్లు రవాణా చేస్తున్నారని అన్నారు. స్మగ్లర్లు ఎత్తుగడలను ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి స్మగ్లర్లను పట్టుకొని జైలుకు పంపిస్తున్నామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలోగతంలో 14 వేల ఎకరాలలో గంజాయి సాగు చేసేవారిని ప్రస్తుతం కేవలం 97 ఎకరాల్లో మాత్రమే గంజాయిని సాగు చేయడం జరుగుతుందని అన్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు గంజాయి సాగు చేస్తున్న వారిపై దాడులు జరిపి పంటను నాశనం చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మావోయిస్టులు మూడు జిల్లాలలో 18 మంది వరకూ ఉన్నారని తెలిపారు. వారి కదలికల పైన గట్టి నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే రామభద్రపురం లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటి నియంత్రణకు స్థానిక పోలీసులు ఎప్పటికప్పుడు వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి స్టాపర్స్ ఏర్పాటు చేసి నియంత్రిస్తున్నామని అన్నారు. శక్తి యాప్ ద్వారా మహిళల భద్రతపై గ్రామాలలో ఎప్పటికప్పుడు మహిళా పోలీసులు పోలీసులు ద్వారా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అలాగే యువత బెట్టింగ్ కు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించవలసి వస్తుందని హెచ్చరించారు. ఇటీవల బొబ్బిలిలో ఒక వ్యక్తి సైబర్ మోసానికి గురైతే ఆయనకు నేరగాళ్ల వద్ద నుండిడబ్బులు ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరావు, రామభద్రపురం ఎస్సై వెలమల ప్రసాదు, బాడంగి ఎస్సై తారకేశ్వరరావు, తెర్లాం ఎస్సై సాగర్ బాబు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డుల టాంపరింగ్‌పై కలెక్టర్ ఆగ్రహం

- పిజిఆర్ఎస్ వినతులపై సమీక్ష
- తూడెంలో భూవివాదంపై గ్రామస్థులతో చర్చ
- మండలంలో కలెక్టర్ అంబేద్కర్ పర్యటన

విశాలాంధ్ర-భోగాపురం : రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భోగాపురం మండలంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ గురువారం పర్యటించారు. కలెక్టర్ ముందుగా తూడెం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నెలకొన్న భూ వివాదం పై గ్రామస్తులను ఆరా తీశారు. భూములను పరిశీలించారు. గ్రామానికి సంబంధించిన వివాదం కావడంతో, ముందుగా గ్రామ పెద్దలు, గ్రామస్తులంతా కలిసి చర్చించుకోవాలని సూచించారు. అప్పటికి పరిష్కారం కాకపోతే గ్రామాన్ని మరోసారి రి సర్వే చేసి, ఎవరి భూముల వారికి అప్పగించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి, రాష్ట్ర మంత్రి లోకేష్ కు, జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందిన గ్రీవెన్స్ వినతులపై భోగాపురం తాసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్షించారు. ఒక్కో వినతిని పరిశీలించి, సంబంధిత అర్జీదారులతో ఫోన్లో, మరికొందరితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. భూముల రికార్డులను పరిశీలిస్తుండగా ఎఫ్.సి. ఓ రికార్డుల్లో కవులవాడ గ్రామానికి సంబంధించి సర్వే నెంబర్ 128 కి చెందిన వివరాలతో కూడిన రెండు పేజీలు ట్యాంపరింగ్ జరిగినట్లు కలెక్టర్ గుర్తించారు. రెండు అసలు పేజీలను తొలగించి, వాటి స్థానంలో కొత్తగా రెండు పేజీలను అతికించి రికార్డుల్లోని వివరాలను మార్పు చేసి, డి పట్టాలను జారీ చేసినట్లు గుర్తించారు. వీటిపై పోలీసులకు ఫిర్యాదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సత్వర న్యాయం అందించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపిస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించి, వాటి పరిష్కారాన్ని కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో ఆర్ డి ఓ డి.కీర్తి, తాసిల్దార్ సురేష్, ఇతర రెవెన్యూ, సర్వే సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

వచ్చే ఏడాది రాజాంలో పాలిటెక్నిక్ కాలేజీ: ఎమ్మెల్యే కొండ్రు

విశాలాంధ్ర-రాజాం : రాజాంలో వచ్చే ఏడాది నుండి పాలిటెక్నిక్ కాలేజీ ప్రారంభం కానున్నట్టు ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ ప్రకటించారు. గురువారం స్థానిక ఐటిఐ లో జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రెండేళ్ల కోర్సు పూర్తయిన తరువాత ప్రభుత్వమే ఉద్యోగవకాశాలు కల్పిస్తోందని చెప్పారు. సాంకేతిక విద్య నేర్చుకున్నవారు వెంటనే జీవితంలో సెటిల్ అవుతారన్నారు. కార్యక్రమంలో జిఎంఆర్ పిపి అన్నంనాయుడు, ప్రిన్సిపాల్. బి.భాస్కరరావు, మున్సిపల్ కమీషనర్ జె.రామప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సబ్ ట్రెజరీ అధికారిగా పివి పద్మనాభం బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-బొబ్బిలి : విజయనగరం ఖజానా కార్యాలయం లో పనిచేసిపదోన్నతి పై బొబ్బిలి ఉపఖజానా అధికారిగా పివి పద్మనాభం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఉద్యోగులకు మంచి సేవలు అందిస్తానని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సిబ్బందికి సహకరించాలని కోరారు. బాధ్యతలు చేపట్టిన పద్మనాభమును ఏపీ ఎన్జీవో నాయకులు బురిడీ రామారావు, గొల్లపల్లి రామారావు తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.

ఎంపీపీ స్కూల్‌ను ఎంఈఓ పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో అరసబలగ గ్రామ ఎంపిపి స్కూల్‌ను ఎంఈఓ జే.తిర్నాదరావు తన సిబ్బందితో గురువారం పరిశీలించారు. స్కూల్ అసంబ్లీను, విద్యార్థుల అకాడమీక్ లెవెల్‌ను, వర్క్ బుక్స్ కరెక్షన్ ను పరిశీలించారు. విద్యార్థులు యొక్క రాయడంను చదవడంను, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంను తనిఖీ చేశారు. లైబ్రరీలో బుక్స్ ఉపయోగాన్ని విద్యార్థులకు వివరించారు. మరుగుదొడ్లను, తాగునీటిని తదితర అంశాలను పరిశీలించారు.

నేడు ఎస్.కోట పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట ప్రాంతంలో కరెంటు తీగలకు అడ్డంగా ఉన్న చెట్లు నరికే కార్యక్రమం కారణంగా ఎస్ కోట పట్టణంలో ఎస్సీ కాలనీ ,గౌరీ శంకర్ కాలనీ, జిసిసి రోడ్డు, మొనసబు వీధి, నూకాలమ్మ ఆలయ ప్రాంతము ,కోటాన వీధి, వన్వే ట్రాఫిక్ జంక్షన్ , అలంకర్ థియేటర్ ఏరియా, సీతంపేట ,ప్రకాశం మార్కెట్, ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఈఈజి సురేష్‌బాబు తెలియజేశారు.

కాలంరాజుపేటలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని కాలం రాజుపేటలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో గర్భిణీలకు హైపర్ టెన్షన్ రోగులు, మధుమేహం రోగులు తనిఖీ చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా ఉదయం 9:30 లోపు మధ్యాహ్నం నాలుగు గంటల తర్వాత పనులు చేసుకోవాలని వివరించారు. ఎండలో వెళ్లేటప్పుడు గొడుగు తలకు టోపీ , రుమాలు, వాటర్ బాటిల్ వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు మరుపల్లి పీహెచ్సీ డాక్టర్ పుష్పాంజలి, సి హెచ్ ఓ శాంతి, హెచ్ వి భారతి, ఏఎన్ఎం రమణమ్మ మరియు ఆశా వర్కర్ పి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అర్హతలున్నా పెన్షన్లు రాలేదు

విశాలాంధ్ర -చీపురుపల్లి : చీపురుపల్లి మండలం రామలింగాపురం గ్రామానికి చెందిన తామంతా వితంతువుల పెన్షన్లకు అర్హతలు ఉన్నప్పటికీ ప్రభుత్వం తమకు పెన్షన్ మంజూరు చేయడం లేదంటూ గ్రామానికి చెందిన పలువురు వితంతువులు గురువారం నాడు వారి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన మీసాల సావిత్రి, గొల్లపల్లి లక్ష్మి, బెల్లాన లక్ష్మి, మీసాల లక్ష్మీనారాయణ, పొన్నాడ అప్పమ్మ అనేవారు వితంతువుల పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ తమకు పెన్షన్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకంటే వెనుక దరఖాస్తులు చేసుకున్న వారికి పెన్షన్లు మంజూరైనప్పటికీ తమకు మంజూరు కాకపోవడానికి కారణం ఏమిటంటే వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలుగజేసుకొని తమకు పెన్షన్లు మంజూరు చేయాలని వారు కోరారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురుకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. ఐటిఐ కాలనీలో నివాసముంటున్న కె.బాలాజీ, ఆయన కుమార్తె మౌనిక కలిసి ద్విచక్ర వాహనంపై బొబ్బిలి వెళుతుండగా బొబ్బిలి నుంచి ఐటిఐ కాలనీ వైపు వెళుతున్న ఆటో ఢీకొనడంతో ఇద్దరు కాలు విరిగిపోయి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ఇద్దరిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఆటో డ్రైవర్ ఆటోతో పరార్ అయ్యాడు.

డాక్యుమెంట్ పోయినది

తేది 01-3-2025 శనివారం పద్మావతినగర్ నుంచి ఆర్&బి గెస్ట్‌హౌస్‌కి వెళ్తున్న మార్గ మధ్యలో తన్నీరు రాంబాబు, S/o.వెంకటస్వామి, ప్లాట్ నెం.52 మాసైట్ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.680/1982, సర్వే నెం.177, ఎస్.ఆర్. నెం.59/1, పోయినది. ఎవరికైనా దొరికిన యెడల దయచేసి ఈక్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయ గలరు. వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

తన్నీరు రాంబాబు,
S/o. వెంకటస్వామి
సెల్ నెం.: 9703628541
9902830265

ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట సామాజిక ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో స్థానిక ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ కే రమేష్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది రక్తదానం చేశారు మరియు డిపో మేనేజర్ స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు డిపో మేనేజర్ రమేష్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త ఉత్సాహం ఏర్పడుతుందని అంతేకాకుండా మరో వ్యక్తికి ప్రాణం పోసే వాళ్ళము అవుతామని తెలియజేశారు నేటి యువత అంతా రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలని మరో జీవికి ప్రాణదాతగా ఉండాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ సిబ్బందికి డిపో మేనేజర్ రమేష్ అభినందనలు తెలియజేశారు.

వాయులీన విద్యా ప్రవీణ్, సంగీత విద్యానిధి ద్వారం దుర్గా ప్రసాదరావు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : ద్వారం దుర్గా ప్రసాదరావుకు సహస్ర చంద్రదర్శనం గావించిన సందర్భంగా ఈనెల 5న మహారాజ ప్రభుత్వ సంగీత, కళాశాలలో గురు శిష్య ప్రశిష్యులు గురు వందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దుర్గా ప్రసాదరావు గురుశిష్య ప్రశిష్య సమాఖ్య ప్రతి నిధి చాగంటి రాజ్యలక్ష్మి, కన్వీనర్ ఎంఎస్.నీలాద్రి రావు తెలిపారు. గురువారం గురజాడ అప్పారావు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నాటక శాస్త్రీయ సంగీతంలో పద్మశ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు సాంప్రదాయ పద్దతిలో వాయులీన వాద్యం ప్రముఖంగా నిలిచిందని అన్నారు. ఆసాంప్రదాయంలోనే ప్రసిద్ధి పొందిన సద్గురు ద్వారం దుర్గా ప్రసాదరావు మొదటిగా వారి తాతగారయిన వెంకటకృష్ణయ్య వద్ద సంగీతం అభ్యసించారు. తన తండ్రి ద్వారం నరసింగరావు వద్ద వాయులీనంలో శిక్షణ పొంది ఎందరో శిష్యులను వాయులీనంలో నిష్ణాతులు చేసారని అన్నారు. సంగీత రంగాన వారి శిష్యులు గురువులుగా, కళాకారులుగా ఉన్నతిని సాధించారని శిష్య ప్రశిష్యులతో ఈనెల 5న నిర్వహించు కార్యక్రమాలకు సన్మానితులు కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత ద్వారం దుర్గా ప్రసాదరావు, సభాధ్యక్షులు విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ కార్యదర్శి రామదాస, డా.రాంబాబుగుమ్ములూరి, విశిష్ట అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్‌గజపతి రాజు, శాసనసభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, గౌరవ అతిథులుగా కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత ముండా సుధారాణి, అవధాని భారతి, చంద్రశేఖరమ్, ఎంఆర్ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ కవి రాయని, ఎ వి ఎల్ఎన్ శాస్త్రి, మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల పూర్వ విద్యార్థి సంఘం మాజీ కార్యదర్శి చాగంటి కొండలరావు పాల్గొంటున్నట్లు తెలిపారు.సభకు ముందు ఆకాశవాణి విశ్రాంత విద్వాంసులు ద్వారం సత్యనారాయణ వయోలిన్ కచేరీ జరుగుతుందని సంగీత నృత్య కళాభారతి (బి వి కె) అధ్యాపకులు ఎంఎస్ నీలాద్రిరావు, సహకార వాయులీనం, బివికె సంగీత నృత్య కళాభారతి అధ్యాపకులు మహాదాసు ఏడుకొండలు మృదంగం, విజయవాడ ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల మృదంగం సహాయ అధ్యాపకులు వి.భాస్కరప్రసాద్ ఘటంతో సహకరిస్తున్నట్లు తెలిపారు. కళాకారులు, కళాభిమానులు, విద్యార్థులు అందరూ విచ్చేసి కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరారు. ఈమేరకు ఉత్సవం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సమాఖ్య సభ్యులు కె.విజయలక్ష్మ, టి.ధనలక్ష్మి, యం.వి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

5వ బెటాలియన్‌ను డిఐజి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని చింతలవలస ఐదో బెటాలియన్ ను విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డిఐజిను బెటాలియన్ కమాండెంట్ మల్లికా గార్గ్ అందమైన మొక్కతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా బెటాలియన్ లోనున్న ఎం.టి గ్రూప్, క్యూ ఎం గ్రూప్, బ్యాండ్, బి డబ్ల్యు, ట్రైనింగ్ వింగ్ ను సందర్శించి పలు విషయాలను తెలుసుకున్నారు. వీరితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

పదోతరగతి మూల్యాంకనాన్ని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక సెయింట్ జోసెఫ్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం నుంచి ప్రారంభమైన పదో తరగతి మూల్యాంకన ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పరిశీలించారు. ఇక్కడ 29 తరగతి గదుల్లో ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. మొత్తం 813 అసిస్టెంట్ ఎగ్జామినర్లు, చీఫ్ ఎగ్జామినర్లు, 228 మంది స్పెషల్ అసిటెంట్లు పరీక్ష పేపర్ల దిద్దుబాటు ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారు. వీరు సుమారు 1,73,819 రెగ్యులర్ విద్యార్థుల పేపర్లు, 12,454 ప్రైవేటు విద్యార్థుల పేపర్లు దిద్దాల్సివుంటుంది. స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను కల్పించాలని, తరగతి గదులను పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఈవో మాణిక్యం నాయుడు, ఎగ్జామ్స్ ఏసీ టీ.సన్యాసిరాజు, తహసిల్దార్ కూర్మనాథరావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

హుదూద్ ఇళ్లకు మౌళిక సదుపాయాలు కల్పిస్తాం

నగర పాలక కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : స్థానిక లంకాపట్నం ప్రాంతంలో ఉన్న హుద్ హుద్ ఇళ్ళ సముదాయానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి, ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయి పర్యటన భాగంగా గురువారం గుమ్చీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బిటి తాత్కాలిక మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రశాంతి నగర్ లో సిసి మరమ్మత్తు పనులను గమనించారు. అనంతరం టిటిడి కళ్యాణ మండపం ఎదురుగా కోట గోడకు ఆనుకొని నివాసముంటున్న వారిని అక్కడ నుంచి ఖాళీ చేసి లంకాపట్నంలో ఉన్న గృహ సముదాయాలు వద్దకు తరలిపోవాలని చెప్పారు. అక్కడ అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అక్కడి నుంచి హౌసింగ్ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి లంకాపట్నంలో ఉన్న హుద్ హుద్ ఇళ్ల సముదాయం వద్దకు వెళ్లారు. అక్కడ తాగునీటి పంపిణీ విధానాన్ని త్వరితగతిన పునరుద్ధరించాలని సిబ్బందికి సూచించారు. అలాగే వీధి దీపాలు సక్రమ నిర్వహణకు చొరవ చూపాలని అన్నారు. అక్కడ నివాసం ఉంటున్న కొంతమందికి విద్యుత్ మీటర్లు అమర్చే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న అన్నాక్యాంటీన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా లంకాపట్నం ప్రాంతంలో ఉన్న ఇళ్ళ సముదాయం వద్ద నివాసయోగ్యమైన విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ సింహాచలం, సిఎంఎం సన్యాసిరావు, డిఈ లు ప్రసాదు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వ్యవసాయ అధికారిణికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలం, కందివలస మరియు కనిమెల్ల సచివాలయ పరిధిలో గల రైతుసేవా కేంద్రాలకు విఏఏగా భాద్యతలు నిర్వర్తించి చీపురుపల్లి మండలానికి అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గా పదోన్నతి పొంది వెళుతున్న ప్రత్యూష స్థానిక నాయకులు వీడ్కోలు సభ ఏర్పాటు చేసి దుశ్శాలువా కప్పి సన్మానించారు. ఈ సభలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు జలపారి అప్పడుదొర(శివ) మాట్లాడుతూ ప్రత్యూష రైతులకు చేసిన సేవలు మరువలేనివని, మరీ ముఖ్యంగా ఖరీఫ్ సీజన్లో పంటనమోదు సమయంలో, వరిపంట కొనుగోలు సమయంలో, రైతుకు ప్రభుత్వం అందించే సేవలను క్షేత్రస్థాయిలో 100% చేరువ చేయడంలో రైతులకు లబ్ధి చేకూర్చడంలో ఆమె ఎంతగానో కృషి చేసారని, రోజులో సమయంతో సంబంధం లేకుండా ఎంతో ఓర్పు సహనంతో ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉండే అధికారిణిని పదోన్నతి బదిలీ రూపంలో కోల్పోవడం చాలా బాధ పెట్టే అంశమని, ఆమె పనితీరు సహచర సిబ్బందికి , మనందరికీ ఎంతో ప్రేరణను, స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. రైతులు ఆమె యొక్క పనితనాన్ని మెచ్చుకుని ఆ స్థానంలో ఎవరు వచ్చిన ఆ స్థాయిలో సేవలు చేయలేరని ఎంతగానో అభినందించారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ పదోన్నతి బదిలీ సంతోషకరమైనదైనప్పటికీ, వారు ఎక్కడికి వెళ్లినా ఇదే తరహాలో సేవలందించాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.చివరగా వ్యవసాయ అధికారిణి ప్రత్యూష మాట్లాడుతూ నాయకులు అందరూ ఎంతగానో సహాయం అందించారని రైతులు నాయకులు అధికారులతో సమన్వయంగా చేయడంతోనే ఈవిధంగా పనిచేయగలిగామని తెలిపారు. ఈ సభలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు జలపారి అప్పడుదొర(శివ), కందివలస గ్రామ పంచాయతీ సర్పంచ్ దేశెట్టి గణేష్, కూటమి నాయకులు నక్కాన రమణ, జలపారి శ్రీనివాసరావు, ఉక్కుడు తవుడు నేతలు పులపా వెంకటప్పారావు, పులగం నారాయణరావు, కందివలస యంపీటీసీ చాపల సత్తిబాబు, కనిమెట్ట పంచాయతీ కార్యదర్శి గండమాని అసిరయ్య సచివాలయ సిబ్బంది గుజ్జల మౌళి, భారతి ,భాను గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే డివిజన్ పర్యటనలు

నగర పాలక సహాయ కమిషనర్ అప్పలరాజు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తగు చర్యలు చేపట్టేందుకు డివిజన్ పర్యటనలు చేస్తున్నామని విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కే. అప్పలరాజు అన్నారు. గురువారం స్థానిక 27 వ డివిజన్ జొన్న గడ్డి ప్రాంతంలో సిబ్బందితో కలిసి ఆయన పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీత, సచివాలయ సిబ్బంది, తదితరులతో కలిసి డివిజన్ వ్యాప్తంగా పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాలలో కాలువలు సరిగా లేవని ప్రజలు అధికారులు దృష్టికి తీసుకుని వచ్చారు. అలాగే విద్యుత్ దీపాలు అక్కడక్కడ పనిచేయడం లేదని చెప్పారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ కే అప్పలరాజు మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రతి గురువారం డివిజన్ పర్యటనలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా ఈరోజు 27 వ డివిజన్లో పర్యటించామన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను చేపడుతున్నామన్నారు. ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి ప్రధాన సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నామన్నారు. ప్రతి డివిజన్ కు 20 లక్షల రూపాయలు చొప్పున సాధారణ నిధులు కేటాయించడం జరిగిందని వాటితో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీత మాట్లాడుతూ తమ డివిజన్లో అధికారులు పర్యటించి సమస్యలు తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. త్వరితగతిన కాలువల నిర్మాణాలను చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

శ్రీ లలితదేవి ఆలయ పున:నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణం, శివరాం రోడ్‌లో శ్రీ సంతోషి మాత ఆలయం పునః నిర్మాణంలో భాగంగా గురువారం శంకర్ శర్మ ఆహ్వానం మేరకు శ్రీ సంతోషి మాత ఆలయం పునఃనిర్మాణం లో భాగంగా శ్రీ సంతోషి మాత మరియు స్పటికలింగం సహిత శ్రీ లలితాదేవి ఆలయం నకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షుడు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మాడుగుల నాగఫణి శర్మ వారి దివ్య ఆదేశానుసారం ముహూర్తం పూజ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం పూజలో మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, మండల విప్ అధికార్ల శ్రీనుబాబు, వారితో నిమ్మలవలస వైస్సార్సీపీ నాయకులు నీలంనాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, నియోజకవర్గం సోషల్ మీడియా కో-కన్వీనర్ ప్రభాత్ కుమార్, కర్రోతు ప్రసాద్, మహంతి మురళి, డబ్బాడ ఆనంద్ వెంకీ, నాగచైతన్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు

విశాలాంధ్ర-డెంకాడ : నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలం అక్కివరం గ్రామంలో గురువారం క్రొత్త విడో పెన్షన్స్ కార్యక్రమంలో పాల్గొని కొత్తగా ఎంపికైన లబ్ధిదారులకు మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంది కిరణ్ టిడిపి నాయకులు కంది సురేష్ ఉప సర్పంచ్ కంది సత్యనారాయణ గ్రామ పార్టీ అధ్యక్షులు బొబ్బాది జయరాం కంది గోవింద్ తదితర నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చెడు వ్యసనాలతో జీవితాలు అంధకారం

విద్యార్థులతో కొత్తవలస సిఐ షణ్ముఖరావు

విశాలాంధ్ర-కొత్తవలస : విద్యార్థి దశ చాలా కీలకమైనదని బంగారు భవిష్యత్ కు బాట వేసుకుని చక్కటి జీవితం గడపాలని, చెడువ్యసనాలకు గురై జీవితాలు అంధకారం చేసుకోవద్దని విద్యార్థులకు కొత్తవలస సిఐ సి.హెచ్.షణ్ముఖరావు సూచించారు. కొత్తవలస మండలం, మంగళపాలెం వద్దనున్న సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 7, 8, 9వ తరగతి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు, చెడు వ్యసనాలు- వాటి అనర్థాలపై గురువారం సిఐ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సీఐ షణ్ముఖరావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులు మొబైల్ కు దూరంగా ఉండాలని, సోషల్ మీడియా, బెట్టింగ్ యాప్స్ ఆకర్షితుల అవకుండా చదువుపై శ్రద్ధ చూపాలని, అలాగే చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మీ భవిష్యత్తు, మీ చేతుల్లోనే ఉందని, మీరు ఆలోచించే రీతిలోనే మీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని విద్యార్థుల్లో చైతన్యం కల్పించారు. ఇక్కడి పాఠశాలలో ఉన్న ప్రశాంత వాతావరణం, సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ కేథరిన్,ప్రిన్సిపాల్ సిస్టర్ సుధారాణి, సిస్టర్స్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత

అరసాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర-వంగర : కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. వంగర మండలం, అరసాడ గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వైద్యరంగానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. ముఖ్యంగా వైద్య రంగం కుదేలైందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించే దిశగా కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత నిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలను కూటమి ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రుల ఆధునికీకరణ ప్రక్రియకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఆస్పత్రుల్లో మందుల సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.6,500 కోట్ల వైద్య బకాయిలను ఒకవైపు తీర్చుతూ, మరోవైపు ఆరోగ్య సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు విస్తరిస్తున్నారన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 300 పడకలతో స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసే దిశగా కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. అరసాడలో 2.75 కోట్లతో ఆస్పత్రి నిర్మాణం, ఎన్టీఆర్ వైద్య సేవ ఏర్పాటు కృషి చేస్తానని కోండ్రు. మురళీమోహన్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సూపర్ సిక్స పథకాలు అమలకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. జూన్ నెలలో తల్లికి వందనం పథకం అమలుచేస్తామన్నారు. పేదలను బంగారు కుటుంబాలుగా తయారు చేయడానికి ఉగాదినాడు చంద్రబాబు పీ4 పథకాన్ని ప్రారంభించారన్నారు. గతంలో ఏనుగులు దాడిలో నష్టపోయిన సంగాము గ్రామ బాధితులకు నష్టపరిహార చెక్కులను అందజేశారు. ఇటీవల మద్దువలస రిజర్వాయర్ కుడి కాలువలో తల్లి బిడ్డను కాపాడిన జెన్ని జగన్మోహన్‌ను అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా అరసాడ గ్రామ మాజీ సర్పంచ్ లచ్చుభుక్త ధనలక్ష్మి కృష్ణమూర్తి, మాజీ ఎంపిటిసి రాజగోపాల్, వంగర పిఎసిఎస్ మాజీ చైర్మన్ మజ్జి వెంకట నాయుడు, గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు ఎమ్మెల్యే కోండ్రును ఘనంగా సన్మానించారు.

మహిళా సంఘాల రుణాలు జీవనోపాధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : మహిళా సంఘాల సభ్యులు రుణాలు, వీరి జీవనోపాధికి సంభందించిన ప్రణాళిక తయారీపై వివోఎలకు, ఎన్యుమరేటర్లకు మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వెలుగు డి పి ఎం ఎల్ హెచ్ జయశ్రీ తెలిపారు. అందులో భాగంగా బుధవారం నుంచి శిక్షణ ప్రారంభమయిందన్నారు. మూడు రోజులపాటు 210 మందికి 4 బ్యాచ్ లో ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఇప్పటి వరకు మహిళలు తీసుకున్న రుణాలు వారి అభివృద్ధి కార్యక్రమాలు, రాబోయే కాలంలో వారు చేస్తున్న జీవనోపాధి కార్యక్రమం ఏవిదంగా ఉంటుందో, వారికి ఎటువంటి ఆర్థిక సహకారం కావాలో గుర్తించడం జరుగుతుందన్నారు. ఈవిషయాలపై ఎనిమిది స్వయం సంఘాలకు గాను ఒక ఎన్యుమరేటర్ను నియమించడం జరుగుతుందన్నారు. ఆయా సంఘాల మహిళలకు జీవనోపాధి కార్యక్రమాలకు ,చదువు కి ,గృహ అవసరాలకు మరియు ఇతర అవసరాలకు కావలసిన రుణాల వివరాలు ఏవిధముగా ప్లాన్ చేయాల్సి వుంది అన్న విషయాలు ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఎం రమణ తోపాటు సి సి లు కోటరావు, మంగమ్మ, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల రుణాలు, జీవనోపాధి ప్రణాళికలపై శిక్షణ

విశాలాంధ్ర-గజపతినగరం : మహిళా సంఘాల సభ్యులు రుణాలు వారి జీవనోపాధికి సంబంధించిన ప్రణాళిక తయారీపై వివో ఏలుకు, ఇన్యుమేటర్లకు గురువారం వెలుగు కార్యాలయంలో ఏపీ ఎన్ ఆదయ్య అధ్యక్షతన శిక్షణ ఇచ్చారు. అందులో భాగంగా ఈ శిక్షణ బుధవారం నుండి ప్రారంభమైందని మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారని ఇప్పటివరకు మండలంలో మొత్తం 1530 సంఘాలకు గాను 191 మందిని గుర్తించడం జరిగిందని ఇందులో ఈరోజు 50 మంది ఎన్యుమేటర్లకు శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు మహిళలు తీసుకున్న రుణాలు అభివృద్ధి కార్యక్రమాలు రాబోయే కాలంలో వారు చేస్తున్న జీవనోపాధి కార్యక్రమం ఏ విధంగా ఉంటుందో వారి ఆర్థిక సహకారం కావాలో గుర్తించడం జరుగుతుందన్నారు. అయ్యా సంఘాలపై 8 ఎస్ హెచ్ జి లు ఇన్యుమేటర్లను నియమించడం జరుగుతుందన్నారు ఆయా సంఘాల మహిళల ఆర్థిక అవసరాలు, జీవనోపాధి పై సర్వే చేయాల్సి ఉంటుందన్నారు. ముందుగా ఇన్యుమేటర్లకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ సమావేశంలో ఎల్ సి ఏపీఎం విజయనగరం విశ్వేశ్వరరావు, స్థానిక ఏపిఎం లోపింటి సత్యనారాయణ, సీసీలు, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు

లైవ్ స్టాక్ ద్వారా జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : మాంసం, గుడ్లు. పాడి ఉత్పత్తి ద్వారా జిల్లాలో అభివృద్ధి సూచీలను పెంచడానికి తగు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ సూచించారు. జిల్లా అభివృద్ధి లో కీలకమైన వ్యవసాయ అనుబంధ రంగమైన లైవ్ స్టాక్ పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో పశు సంవర్ధక శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల మహిళా సమాఖ్య ద్వారా ప్రతి మండలంలో ఒక గుడ్లు ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని డి.ఆర్.డీఏ పి.డి కళ్యాణ చక్రవర్తికి సూచించారు. అందుకు కావలసిన సాంకేతికపరమైన సహకారాన్ని పశు సంవర్థక శాఖ అధికారులు అందించాలని తెలిపారు. అందుకోసం రానున్న 10 రోజుల్లో ప్రణాళికలు వేసి ఇవ్వాలన్నారు. అదే విధంగా నియోజకవర్గానికి ఒక మహిళా ఎంట్రప్రేన్యూర్ ను గుర్తించి గొర్రెలు, మేకల యూనిట్లను ఏర్పాటుకు కూడా సబ్సిడీ పై రుణాలు అందజేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం వెయ్యి ఎకరాల్లో పశు గ్రాసం వేయడం జరిగిందని, మరో వెయ్యి ఎకరాలకు విస్తరించాలని సూచించారు. ప్రస్తుతం మండల వారీగా పశు గ్రాసం కోసం ప్రతిపాదనలు పంపారని, అన్ని మండలాల నుండి వారం లోగా నీటి వనరులు అందుబాటులో ఉన్న చోట ప్రతిపాదన లు పంపిస్తే ఉపాధి హామీ నిధుల నుండి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఏ రకంగా లైవ్ స్టాక్ ను పెంచగలమో చర్చించి ప్రతిపాదనలతో రావాలని పశు వైద్య అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో పశు సంవర్ధక శాఖ అధికారి డా.వై.వి.రమణ, ముఖ్య ప్రణాళిక అధికారి బాలాజీ, డి.ఆర్.డీఏ పి.డి కళ్యాణ చక్రవర్తి, ఆ శాఖ డిడి లు, ఏ.డి లు, మండల పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

కొత్తూరులో తడి చెత్త - పొడి చెత్తపై అవగాహన

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట మండలం కొత్తూరు గ్రామ పంచాయితీ పరిధిలో ఈవోపీఆర్డి లక్ష్మి పర్యటన నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా విభజించి చెత్త సేకరించే బండ్లలో వేయాలని అవగాహన కల్పించారు మరియు గ్రామంలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక అవగాహన కల్పించి చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డబ్బాలు ఏర్పాటు చేసుకుని వాటిలో మాత్రమే వేయాలని ఇట్లు చేయని సందర్భంలో పంచాయతీ నుండి జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు గ్రామంలో ఉన్న పంచాయతీ స్వీపర్లకు చెత్త బండ్లను క్రమం తప్పకుండా ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. అదేవిధంగా ఇటీవల కాలంలో విశాలాంధ్ర కథనాలలో వచ్చిన వార్తలకు స్పందించి గ్రామంలో గల విశాఖ అరకు రోడ్డు వెంబడి ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రం చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఈవోపీఆర్డి లక్ష్మి విశాలాంధ్రకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి , గ్రామ పెద్దలు సాయి ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాలవలస కాలువకు అదనంగా నిధులు కేటాయించాలి

పాలవలస చానల్ చైర్మెన్ ఉపేంద్ర

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలంలో పాలవలస ఛానల్ కాలవ పనులు జోరుగా సాగుతున్నప్పటికీ గుత్తేదారునికి పని వచ్చిన నిధులు కాల్వను పూర్తిగా అందుబాటులోనికి తేవటానికి సరిపోవని సరిపోయిన కాడికి చెయ్యవలసిన దాని కంటే బాగానే పని చేస్తున్నారని పాలవలస చానల్ ఛైర్మెన్ ఉపేంద్ర హర్షం వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాలలో ఎప్పుడూ కాలువ పనులు ఇంత పెద్ద ఎత్తున జరగ లేదని పలువురు అభిప్రాయాలు పడ్డారు.ఐతే గురువారం ఉదయం స్థానిక కూటమి ప్రభుత్వం నాయకులు మాజీ జెడ్పీ టి సి అకిరా ప్రసాద్ తో కూడిన బృందం కనిమెళ్ళ వద్ద కాలువ పనులను పరిశీలించి కాలువ కబ్జాకు కొంత గురి అయిందని సంబంధిత అధికారులు కొలతలు వేసి వెలికి తీయండి అని తెలిపారు.ఆ ఊరిలో స్మశానానికి వెళ్ళే రోడ్డు కాల్వలో నుంచి ఉండటం వల్ల నీరు ప్రవహించే సమయం లో అటుగా వెళ్ళ వలసి వస్తె స్థానికులు గేట్లు లేపి నీటిని సముద్రం లోకి వదిలేయటం తో పంటలకు నీళ్లు అందటం లేదని. స్థానికులు తెలిపారు.జెనసేనా మండల కోఆర్డినేటర్ జమ్మిరాజు విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వెంటనే కల్వర్టు నిర్మించేందుకు ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చారు. కాల్వ పనులు చేస్తున్న గుత్తేదారుడు ఇదివరకు ఒక కిలోమీటర్ మేరా ఉపాధి హామీపనుల్లో వర్క్ చేశారని దానికి సంబంధించి తగిన పత్రాలు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి అందించిన ఎడల ఆ కిలోమీటర్ కాలవను పూర్తి చేయగలనని తెలియపరచాడు. తెలుగుదేశం పార్టీ నుండి కొందరు నాయకులు కాలువ గట్లపై ఉన్నా తాటి చెట్లను కచ్చితంగా తొలగించాలని గుత్తేదారులతో వాదించారు. ఇప్పటికే తన చేస్తున్న పని నష్టం వస్తుందని గట్టుకు ఆసరాగా ఉన్న తాటి చెట్లు తొలగించడం కుదరదని గుత్తేదారులు తాగేసి చెప్పాడు. కూటం నాయకులందరూ కలిసి కాల్వ పనులకు నిధులు పెంచాలని వినతిపత్రాన్ని ఇరిగేషన్ జే ఇ విద్యాసాగర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అకిర ప్రసాదు, జనసేన మండల కోఆర్డినేటర్ జమ్మిరాజు, ఛానల్ చైర్మన్ రౌతు ఉపేంద్ర, లంకలపల్లి పాలెం రైతులు చౌడువాడ రైతులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.

ఘనంగా ఎర్రమ్మ, అక్కమ్మ పేరంటాల పండగ

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని కొత్తలి వావారి వీదిలో ఉన్న శ్రీ ఎర్రమ్మ, అక్కమ్మ పేరంటాల పండగను స్థానికులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతీ ఏటా ఏరువాక రోజున పేరంటాలకు స్థానికులు పసుపు,కుంకుంలను ముడుపులుగా చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది. ఈనేపధ్యంలో ఉదయం నుంచే పేరంటాల అమ్మవార్లుకు ఘనంగా పూజలు నిర్వహించారు.

ఘనంగా జనసేన పార్టీ అధ్యక్షుడు రమణ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-భోగాపురం : మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన మండల అధ్యక్షుడు పందనాలు రమణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 22 పంచాయితీలకు చెందిన జనసేన నాయకులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. రమణగ రాజకీయాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని అందరు ఆకాంక్షించారు. నిరుపేదలను ఆదుకోవడమే పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేసమని అయన సిద్ధాంతాలకు అనుగుణంగా జనసైనికులు అందరం నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు.ఇది నిరంతరంగా కొనసాగుతుందని అన్నారు. దీనికి అందరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే జన్మదిన శుభాకంక్షాలు తెలిపిన అందరికి రమణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్ల క్రమబద్ధీకరణ

అవకాశం కల్పిస్తూ జి.ఓ.నెం.30 జారీ చేసిన ప్రభుత్వం

అర్హులైన వారంతా వినియోగించుకోవాలి : జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్

విశాలాంధ్ర-విజయనగరం : అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న గృహాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఎం.ఎస్.నెం.30 విడుదల చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ తెలిపారు. ఆర్.సి.సి. లేదా ఆస్‌బెస్టాస్ పైకప్పులతో ఇటుక గోడలతో నిర్మించిన ఇళ్లను మాత్రమే క్రమబద్ధీకరణ చేస్తారని వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడా సొంత ఇంటి స్థలం లేనివారు మాత్రమే యీ క్రమబద్ధీకరణకు అర్హులని పేర్కొన్నారు. లబ్ధిదారు కుటుంబంలోని ఏ ఒక్కరూ గతంలో రాష్ట్ర/ కేంద్ర ప్రభుత్వ గృహనిర్మాణ పథకాల ద్వారా లబ్ధిపొంది వుండరాదని తెలిపారు. కుటుంబంలోని మహిళా సభ్యురాలు మాత్రమే క్రమబద్ధీకరణకు అర్హులని వివరించారు. అక్టోబరు 15, 2019 నాటికి ఇళ్లు నిర్మించుకున్న వారు మాత్రమే ఈ క్రమబద్ధీకరణకు అర్హులని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద బి.పి.ఎల్., ఏపిఎల్ కుటుంబాల్లోని అర్హత గల వ్యక్తులకు 150 గజాల వరకు డి-పట్టాతో పాటు కన్వేయన్సు డీడు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.(పట్టా జారీచేసిన తేదీ నుంచి రెండు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత అనుమతించదగిన హక్కులతో) రిజిస్ట్రేషన్ కూడా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు.

భూముల క్రమబద్ధీకరణకు చెల్లించాల్సిన రుసుము : 151 నుంచి 300 గజాల వరకు భూమిని క్రమబద్ధీకరించడానికి బి.పి.ఎల్.కుటుంబానికి ప్రాథమిక భూమి విలువలో 15శాతం ధర చెల్లించిన మీదట క్రమబద్ధీకరిస్తారు. ఈ కేటగిరీకి చెందినవారు రిజిస్ట్రేషన్ ఛార్జీలు 50శాతం చెల్లించాల్సి వుంటుందన్నారు. ఏ.పి.ఎల్. కుటుంబాల వారు 15శాతం ధర చెల్లించి భూమిని క్రమబద్ధీకరించుకోవచ్చని అయితే వారు సాధారణ రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించాల్సి వుంటుందన్నారు. 301 నుంచి 450 గజాల వరకు భూమిని క్రమబద్ధీకరించేందుకు బి.పి.ఎల్. కుటుంబాల వారు భూమి ప్రాథమిక విలువలో 100 శాతం చెల్లించాల్సి వుంటుందని, అదే ఏపిఎల్ కుటుంబాల వారు క్రమబద్ధీకరించుకొనేందుకు 200శాతం భూమి విలువను చెల్లించాల్సి వుంటుందన్నారు. బిపిఎల్ కుటుంబాల వారు 50 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీని, ఏపిఎల్ కుటుంబాల వారు సాధారణ రిజిస్ట్రేషన్ ఛార్జీలను చెల్లించాల్సి వుంటుందన్నారు. 450 ఆపై గజాల భూమిని క్రమబద్ధీకరించేందుకు బిపిఎల్, ఏపిఎల్ కేటగిరీల వారు ఎవరైనా ప్రాథమిక భూమి విలువలో 5 రెట్లు చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసి వుంటుందని తెలిపారు. భూమి రిజిస్ట్రేషన్ కోసం సాధారణ రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి వుంటుందన్నారు. ఫీజు చెల్లించని బి.పి.ఎల్, ఏ.పి.ఎల్. కుటుంబాలను స్థలాల నుంచి తొలగించడం జరుగుతుందని తెలిపారు. క్రమబద్ధీకరణకు ఫీజులు చెల్లించే విధానం

పైన పేర్కొన్న కేటగిరీల వారీగా నిర్దేశించిన మొత్తాన్ని చలానా ద్వారా నేరుగా సి.ఎఫ్.ఎం.ఎస్. విధానంలో ప్రభుత్వానికి చెల్లించి రశీదు పొందాలని సూచించారు. సంబంధిత స్థలం క్రమబద్ధీకరణకు ఆమోదం పొందిన తేదీ నుంచి రెండు నెలల్లో నిర్దేశించిన మొత్తాన్ని చెల్లించాలన్నారు. పైకం చెల్లించిన తర్వాత మాత్రమే అధీకృత అధికారి నిర్దేశిత విధానం ప్రకారం అర్హులైన లబ్ధిదారుకు కేటాయింపు ఉత్తర్వులు జారీ చేస్తారని వెల్లడించారు. రెండు నెలల్లోగా చెల్లింపులు చేయకుంటే చట్టప్రకారం అనధికార ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపడతారని వెల్లడించారు. అదేవిధంగా ఏదైనా కుటుంబం అభ్యంతరం లేని భూమిని అనధికారికంగా ఆక్రమించుకొని, ఈ పథకం కింద క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోకపోతే చట్టప్రకారం అనధికార ఆక్రమణను

తొలగించడానికి అవసరమైన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒక వ్యక్తి గుర్తింపు పత్రంగా ఆధార్ కార్డును అంగీకరిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ రుజువు చేసేందుకు ఆయా వ్యక్తులు కొన్ని పత్రాలను రుజువుగా సమర్పించాల్సి వుందన్నారు. రిజిస్టరు డాక్యుమెంట్, ఆస్తి పన్ను రశీదు, విద్యుత్ బిల్లు రశీదు, నీటిబిల్లు రశీదు, భూమిపై ఆక్రమణ, స్వాధీనాన్ని నిరూపించడానికి ఏదైనా రుజువును సమర్పించాల్సి వుంటుందని తెలిపారు.

దరఖాస్తు చేసుకునే విధానం : లబ్ధిదారుడు తమ దరఖాస్తును ఈ ఏడాది డిసెంబరు 31 (31-12-2025)లోగా తమ దరఖాస్తును సి.సి.ఎల్.ఏ. నిర్దేశించిన ప్రొఫార్మాలో గ్రామ, వార్డు సచివాలయానికి అందజేయాలన్నారు. ప్రతి దరఖాస్తుకు కంప్యూటర్‌లో రూపొందించిన రశీదు ఇవ్వడం జరుగుతుందని, దరఖాస్తుదారులు దరఖాస్తు దాఖలు చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు పొందాల్సి వుంటుందన్నారు.

క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేయని పక్షంలో ఆక్రమణల తొలగింపు నిర్ణీత వ్యవధిలోగా లబ్ధిదారు ఎలాంటి దరఖాస్తు దాఖలు చేయనట్లయితే ఆక్రమణలను తొలగించేందుకు తహశీల్దార్, రెవిన్యూ అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాల ఆక్రమణల క్రమబద్ధీకరణకు కల్పించిన అవకాశాన్ని సంబంధిత వ్యక్తులు వినియోగించుకొని వెంటనే తమ ప్రాంతాల్లోని సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

ఎస్.సి. అభ్యర్థులకు ఈనెల 10 నుంచి ఉచిత కుట్టు శిక్షణ

నైపుణ్యాభివృద్ధి సంస్థ, నాక్ ఆధ్వర్యంలో స్కిల్ హబ్‌లో నిర్వహణ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన పురుష, మహిళా అభ్యర్థులకు ఈనెల 10 నుంచి నగరంలో ఉచిత కుట్టుశిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జిల్లా మేనేజర్ జి.ప్రశాంతకుమార్ తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(నాక్)ల ఆధ్వర్యంలో వి.టి.అగ్రహారం బి.సి.కాలనీలో నిర్వహిస్తున్న స్కిల్ హబ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండు నెలలపాటు యీ శిక్షణ వుంటుందని, ఎస్.సి. సామాజిక వర్గానికి చెందిన 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సుగల మహిళలు, పురుషులు యీ ఉచిత శిక్షణ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. శిక్షణ పూర్తయిన అనంతరం సర్టిఫికెట్ కూడా అందజేస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు వి.టి.అగ్రహారంలోని శిక్షణ కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాల కోసం 9948127818(రాంబాబు), 9912578754 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి

విశాలాంధ్ర-వేపాడ : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వ ధ్యేయమని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. లక్కవరపుకోట క్యాంపు కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షన్స్, ఎలక్ట్రికల్ భూ సమస్యలు ఇతరితర 10రకాల వినతులు వచ్చాయని వాటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామన్నారు. నాడు ఎన్నికల హామీలలో భాగంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో కొన్ని అమలు అవుతున్నాయని అలాగే మిగతా పథకాలను కూడా త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అర్హులైన వారందరికీ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలి

వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి

విశాలాంధ్ర-వేపాడ: చట్టాలపై విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వల్లపూడి ఎస్సై బొడ్డు దేవి అన్నారు. మండల కేంద్రమైన వల్లంపూడి పోలీస్ స్టేషన్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని సచివాలయాల మహిళా పోలీసులు విధుల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి సూచించారు. అలాగే గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహిస్తే వెంటనే సమాచారం అందించి సహకరించాలని కోరారు. అలాగే గంజాయి రవాణా చేసినా, త్రాగినా తగు సమాచారం అందించాలన్నారు. అనంతరం మండలంలోని బక్కునాయుడుపేట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు లోన్ యాప్, పోక్సో చట్టాలు, స్వీయ రక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే బాలికల రక్షణ కోసం అన్ని పాఠశాలల్లో శక్తి బృందాలు, శక్తి వారియర్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలందరూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ

విశాలాంధ్ర-డెంకాడ : మహిళలు అందరూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలని జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం డెంకాడ మండలం పెద తాడివాడ గ్రామంలో ట్రెడ్జ్ ఐ.టి. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాంప్ పథకం ద్వారా వ్యవస్థాపకత నైపుణ్య అభివృద్ధి పై కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వ్యాపారంగంలో అభివృద్ధి చెందితే కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ నెల 12 వరకు శిక్షణ కార్యక్రమంలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ చప్పరూప, జిల్లా పరిశ్రమ సంస్థ ఐపిఓ రమణ మూర్తి, రిసోర్స్ పర్సన్ శీలం అనూష, తదితరులు పాల్గొన్నారు.

10 శాతం ఓటింగ్ ఉంటేనే ప్రతిపక్ష హోదా

- జగన్‌కి ఆ అర్హత లేదు, అందుకే ఆ హోదా ఇవ్వలేదు

- శాసనసభ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర-రామభద్రపురం : అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఎవరికైనా ఇవ్వాలి అంటే కనీసం సభ్యులలో 10 శాతం ఓటింగ్ ఉంటేనే ప్రతిపక్ష హోదాకు అర్హులని, జగన్మోహన్ రెడ్డికి ఆ అర్హత లేదని అందుకే ఆయనకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని శాసనసభ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం మండలంలోని భూ సాయవలస గ్రామంలో ఆయన స్నేహితుడు గంట తిరుపతి రావు కుమారుడు వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేవాలయంలో దేవుడికి ఎంత ప్రాముఖ్యత ఉంటుందో అసెంబ్లీలో స్పీకర్ స్థానం కూడా అంతే గౌరవప్రదమైనదని ఆయన అన్నారు. ముఖ్యంగా సీనియర్ శాసనసభ్యులు మాట్లాడేందుకు తక్కువ సమయం ఇచ్చి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులకు ఎక్కువ సమయం ఇస్తున్నానని అన్నారు. నియోజకవర్గాలలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు ఎమ్మెల్యేలకు ఉంటుందని ఆ సమస్యలు పరిష్కరించడానికి శాసనసభలో క్వ చ్చన్ అవర్, జీరో అవర్ సమయాలలో మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తున్నానని అన్నారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులకు కూడా ప్రతిరోజు ఇద్దరికీ శాసనసభలో మాట్లాడేందుకు అవకాశం ఉన్నదని అన్నారు. కనీసం మాజీ ముఖ్యమంత్రి జగన్ గానీ ఆయన శాసనసభ్యులుగాని సమావేశాలకు హాజరు కాకపోతే వారికి మాట్లాడేందుకు అవకాశం ఎలా దొరుకుతుందని ప్రశ్నించారు. శాసనసభకు వచ్చి స్పీకరు సమయం ఇవ్వకపోతే తప్పు పట్టాలని సమావేశాలకు రాకుండా స్పీకర్ సమయం ఇవ్వడం లేదు అనడం దారుణమని వాపోయారు గత ప్రభుత్వము ఐదు సంవత్సరాల కాలంలో కేవలము 63 రోజులు మాత్రమే శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ ప్రభుత్వము ఏర్పడి తొమ్మిది నెలల కాలంలో 38 రోజులు సమావేశాలు ఏర్పాటు చేశామని అన్నారు. శాసనసభలో చట్టాలకు లోబడి మాట్లాడవలసి ఉంటుందని ఏది పడితే అది మాట్లాడడానికి నేను ఎమ్మెల్యేని మంత్రిని కాదని స్పీకర్ స్థానంలో కూర్చున్నానని అన్నారు. అలాగే ఈ ప్రభుత్వము పోలవరము పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని, పూర్తయితే ఉత్తరాంధ్ర జిల్లాలకు తాగునీరు పూర్తిస్థాయిలో అందుతుందన్నారు. అలాగే విశాఖపట్నం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఉద్యోగ అవకాశాలు కూడా నిరుద్యోగులకు పుష్కలంగా లభ్యమవుతున్నాయని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సహకారంతో అమరావతి రాజధానిగా అభివృద్ధి చెందుతే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈయన వెంట బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన, బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ల తెంటు లక్ష్మీ నాయుడు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులు నాయుడు, గంట్యాడ మాజీ ఎంపీపీ కొండపల్లి కొండబాబు, మామిడి వలస ఎంపిటిసి తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర-రాజాం : రాజాం ప్రభుత్వ ఐటీఐ కళాశాలను మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ గురువారం పరిశీలించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలించాలని విద్యార్థులకు సూచనలు చేసారు.ప్రభుత్వ ఐటీఐ రాష్ట్రంలోనే రాజాం ఐటీఐ ముందువరుసలో కి రావడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా జీఎం ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాయిలెట్స్ ను ప్రారంభించి,కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో గురవాన నారాయణ రావు,దుప్పల పూడి శ్రీను, దూబ ధర్మారావు, ముగడ శ్రీను వాసరావు,రఘుమండల గణపతి, జయరాం, పాలురి రామినాయుడు, మరిపి జగన్ మోహన్ తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు, జిఎంఆర్ పిఏ అన్నం నాయుడు, మున్సిపల్ కమీషనర్ రామప్పల నాయుడు, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ బి.భాస్కర్ రావు,సిబ్బంది పాల్గొన్నారు.

కొండగుంపాంలో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు ప్రయత్నం

-చెక్ పెట్టిన రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది

విశాలాంధ్ర-నెల్లిమర్ల : మండలంలోని కొండగుంపాం గ్రామంలో విలువైన ప్రభుత్వ స్థలం ఆక్రమణకు స్థానిక నాయకుడు ఒకరు ప్రయత్నిస్తున్నారు. గ్రామం నడిబొడ్డున వైఎస్సార్ విగ్రహం వద్దనున్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, శాశ్వత కట్టడం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీని కోసం అవసరమైన మెటీరియల్ డంప్ చేసి, కొంతవరకు గోడలు కూడా నిర్మించారు. ఇంతలో రెవెన్యూ, పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు అందాయి. వీఆర్వో వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి లెంక తౌడు ఆక్రమిత స్థలాన్ని గురువారం పరిశీలించారు. నిర్మాణం నిలుపుదల చేయాలని సదరు వ్యక్తికి హెచ్చరించారు. దీంతో కట్టడం నిర్మాణాన్ని నిలుపుచేశారు. సదరు ఆక్రమిత స్థలంలో గతంలో ఒక బడ్డీ ఉండేదని సమాచారం. సదరు బడ్డీ స్థానంలో శాశ్వత కట్టడం నిర్మించేందుకు ప్రయత్నించినట్లు వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

రాజాంకు చెందిన సాయిశివాని మూడు బ్యాంకు ఉద్యోగాలకు ఎంపికలి

విశాలాంధ్ర-రాజాం : రాజాం ఈశ్వరనారాయణ కాలనీకి చెందిన సిద్ధాంతం సాయి శివానికి మూడు బ్యాంకు ఉద్యోగాలకు ఎంపికై సత్తాచాటింది. ఈ నెల ఒకటో తేదీన విడుదలైన ఐబీపీఎస్ ప్రొబేషనరీ ఆఫీసర్ ఫలితాల్లో సత్తాచాటి బ్యాంకు ఆఫ్ బరోడాలో పీవోగా నియమితులయ్యారు. అలాగే ఇటీవల ఐబీపీఎస్ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులో పీవోగా ఎంపికై ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కడప బ్రాంచిలో పీవోగా, అలాగే అదే బ్యాంకులో క్లర్క్ కూడా పోస్టులు దక్కించుకుంది. రాజాంకు చెందిన సాయి శివానికి మూడు బ్యాంకు ఉద్యాగాలు రావడం పట్ల పలువురు ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఆమెను అభినందించారు. విజయనగరం జేఎన్టీయూలో బీటెక్ పూర్తి చేసిన సాయి శివాని తండ్రి సిద్ధాంతం భానుమూర్తి రేగిడి మండలం ఏవీపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయుడిగా పనిచేస్తుండగా ఆమె తల్లి సిద్ధాంతం ప్రభావతి చీపురుపల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు.